# భూమిపై విద్యుత్ క్షేత్రం.. కొత్త చీఫ్‌ల నియామకం



### భూమిపై విద్యుత్ క్షేత్రం

- అంతరిక్ష సంస్థ నాసాకు చెందిన అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం సబ్‌ఆర్బిటల్ రాకెట్ నుంచి పొందిన డేటాను ఉపయోగించి భూమిపై విద్యుత్ క్షేత్రాన్ని మొదటిసారిగా కనుగొంది(NASA Discovers a Long-Sought Global Electric Field on Earth).
- ఈ ఆవిష్కరణ గత 6 దశాబ్దాల్లో నాసా అతిపెద్ద ఆవిష్కరణల్లో ఒకటి.
- నాసా శాస్త్రవేత్తల బృందం మొదటిసారిగా భూమి మీద విద్యుత్ క్షేత్రాన్ని కొలుస్తుంది. ఈ విద్యుత్ క్షేత్రం భూమికి దాని గురుత్వాకర్షణ, అయస్కాంత క్షేత్రాల వలె ముఖ్యమైనదిగా భావించబడుతుంది.
- శాస్త్రవేత్తలు కనుగొన్న ఈ విద్యుత్ క్షేత్రాన్ని అంబిపోలార్ ఎలక్ట్రిక్ ఫీల్డ్ (Earth's ambipolar electric field) అంటారు. శాస్త్రవేత్తలు 60 సంవత్సరాల క్రితం భూమిపై ఇటువంటి ప్రాంతం ఉందని మొదటిసారి ఊహించారు.
- NASA ఎండ్యూరెన్స్ మెషీన్ రాకెట్ నుంచి కొలతలు ఆంబిపోలార్ ఫీల్డ్ ఉనికిని నిర్ధారించాయి. దాని బలాన్ని కొలిచాయి. వాతావరణం నుంచి తప్పించుకోవడానికి, మన అయానోస్ఫియర్‌ను రూపొందించడంలో దాని పాత్రను వెల్లడి చేసింది.
- 1960వ దశకంలో భూమి ధ్రువాల మీదుగా ఎగురుతున్న అంతరిక్ష నౌక మన వాతావరణం నుంచి అంతరిక్షంలోకి ప్రవహించే కణాల ప్రవాహాలను గుర్తించింది.
- సిద్ధాంతకర్తలు ఈ ప్రవాహానికి 'ధ్రువ గాలి' అని పేరు పెట్టారు. దీని కారణాలను అర్థం చేసుకోవడానికి పరిశోధనకు దారితీసింది. ఈ ధ్రువ గాలి మరింత రహస్యంగా ఉంది.
- దానిలోని అనేక కణాలు చల్లగా ఉన్నాయి. వేడెక్కిన సంకేతాలు లేవు, అయినప్పటికీ అవి సూపర్సోనిక్ వేగంతో ప్రయాణిస్తున్నాయి.
- ఆ సమయంలోని సాంకేతికతతో దీన్ని గుర్తించడం చాలా కష్టం. కానీ 2016లో కొలిన్సన్, అతని బృందం భూమి బైపోలార్ ఫీల్డ్ కొలవగలదని వారు భావించిన పరికరాన్ని కనుగొన్నారు.

### బైపోలార్ ప్రాంతం

- ఎగువ వాతావరణంలో బలహీనమైన విద్యుత్ క్షేత్రం చార్జ్ కణాలను అంతరిక్షంలోకి బౌన్స్ చేయగల ప్రాంతం. విద్యుత్ క్షేత్రం భూమి పరిణామాన్ని ఇంకా తెలియని మార్గాల్లో రూపొందించి ఉండవచ్చు.

### 12 నూతన స్మార్ట్ సిటీలు

- దేశంలో తయారీ రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు 10 రాష్ట్రాల్లో 12 గ్రీన్ ఫీల్ స్మార్ట్ సిటీలను (స్మార్ట్ పారిశ్రామిక నగరాలు) రూ.28,602 కోట్ల అంచనా పెట్టుబడితో ఏర్పాటుకు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.
- జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం (నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం-ఎన్ఐసీడీపీ) కింద ఏర్పాటు కానున్న 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీస్‌లో తెలంగాణకు 1, ఆంధ్రప్రదేశ్‌కు 2 కేటాయించింది.

**అవి :**

- తెలంగాణ: జహీరాబాద్(సంగారెడ్డి జిల్లా)
- ఆంధ్రప్రదేశ్: ఓర్వకల్(కర్నూలు జిల్లా), కొప్పర్తి (కడప జిల్లా)
- రాజస్థాన్: జోధ్‌పూర్-పాలి
- ఉత్తరాఖండ్: ఖుర్పియా
- పంజాబ్: రాజ్‌పురా-పాటియాలా
- మహారాష్ట్ర: డిఘి
- కేరళ: పాలక్కాడ్
- ఉత్తరప్రదేశ్: ఆగ్రా, ప్రయాగ్‌రాజ్
- బిహార్: గయా
- ప్రపంచస్థాయి గ్రీన్ ఫీల్డ్ పారిశ్రామిక స్మార్ట్ సిటీలను 'ప్లగ్-ఎన్-ప్లే', 'వాక్-టు-వర్క్' కాన్సెప్ట్‌లతో నిర్మించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

**ప్రయోజనాలు**

- ఈ పారిశ్రామిక నగరాలు అమృత్‌సర్-కోల్‌కతా, ఢిల్లీ-ముంబై, వైజాగ్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-నాగ్‌పూర్, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్లతో సహా ఆరు పారిశ్రామిక కారిడార్లలో ఈ ప్రాజెక్టులను అమలు చేయనుంది.
- ఈ ప్రాజెక్టులు భారతదేశం ఉత్పాదక సామర్థ్యాలను, ఆర్థిక వృద్ధిని పెంచడంలో ముఖ్యమైన చొరవను సూచిస్తాయి.
- ఈ చర్య దేశ పారిశ్రామిక దృశ్యాన్ని మారుస్తుంది. ఇది పారిశ్రామిక మండలాలు, నగరాల బలమైన నెట్‌వర్క్‌ను సృష్టిస్తుంది, ఇది ఆర్థిక వృద్ధిని, ప్రపంచ పోటీతత్వాన్ని గణనీయంగా పెంచుతుంది.
- స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ ద్వారా గ్రీన్‌ఫీల్డ్ అభివృద్ధి చేసే 12 స్మార్ట్ పారిశ్రామిక నగరాల ద్వారా 10 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 30 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.
- ఈ చర్య దేశ స్థూల దేశీయోత్పత్తిలో తయారీ రంగం వాటాను పెంచుతుందని, ఉపాధి కల్పనలో సహాయపడుతుంది.
- ఈ ప్రాజెక్టులు దాదాపు రూ. 1.52 లక్షల కోట్ల పెట్టుబడి సామర్థ్యాన్ని కూడా సృష్టించవచ్చు.

**ముఖ్యాంశాలు**

- ఎంపిక చేసిన నగరాలన్నీ ప్రపంచ ప్రమాణాలతో కూడిన కొత్త స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చెందుతాయి. ఈ నగరాలు స్థిరమైన, సమర్థవంతమైన పారిశ్రామిక కార్యకలాపాలకు మద్దతు ఇచ్చే అధునాతన మౌలిక సదుపాయాలను కలిగి ఉంటాయి.
- దేశంలోని 8 నగరాలు ఇప్పటికే పని చేస్తున్నాయి. దేశంలో కొత్తగా 12 పారిశ్రామిక నగరాల ఏర్పాటు ప్రకటనతో మొత్తం నగరాల సంఖ్య 20కి చేరనుంది.
- అలాంటి ఎనిమిది పారిశ్రామిక నగరాలు ఇప్పటికే వివిధ దశల్లో అమల్లో ఉన్నాయి. పరిశ్రమల కోసం భూమి కేటాయింపు పనులు ధొలేరా (గుజరాత్), ఆరిక్ (మహారాష్ట్ర), విక్రమ్ ఉద్యోగపురి (మధ్యప్రదేశ్), కృష్ణపట్నం (ఆంధ్రప్రదేశ్) నగరాల్లో కొనసాగుతున్నాయి.
- ప్రభుత్వం స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) ఇతర నాలుగు నగరాల్లో రోడ్డు కనెక్టివిటీ, నీరు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలను సృష్టించే ప్రక్రియలో ఉంది.




### కనీస వివాహ వయసు 21 ఏళ్లు



- హిమాచల్ ప్రదేశ్‌లో ఇకపై మహిళల కనీస వివాహ వయసు 21 సంవత్సరాలు. నిర్దేశిత వయసు కంటే తక్కువ వయసున్న యువతులకు పెళ్లి చేస్తే నేరం అవుతుంది.
- లింగ సమానత్వం, ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలు కల్పించేందుకు యువతి కనీస వివాహ వయసును 18 నుంచి 21 ఏళ్లకు పెంచుతూ రూపొందించిన బిల్లుకు బుధవారం(28.08.2024)న ఆమోదం తెలిపింది. రాష్ట్ర అసెంబ్లీ బాల్య వివాహాల నిషేధాన్ని (హిమాచల్ ప్రదేశ్ సవరణ బిల్లు 2024) వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది.
- ఈ మేరకు బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 స్థానంలో బాల్య వివాహాల(హిమాచల్ ప్రదేశ్) నిషేధ సవరణ-2024 చట్టం తీసుకొచ్చారు.
- రాష్ట్రంలో బాల్య వివాహ చట్టం 2006, సంబంధిత చట్టాలను సవరించి, బాలికల కనీస వివాహ వయస్సును 21 ఏళ్లకు పెంచే ప్రతిపాదన చేశారు.
- 2006 నాటి చట్టం ప్రకారం మహిళల కనీస వివాహ వయసు 18 ఏళ్లు కాగా, పురుషుల కనీస వివాహ వయసు 21 ఏళ్లుగా ఉంది.

### కొత్త చీఫ్‌ల నియామకం



- కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం/సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (CISF) డైరెక్టర్ జనరల్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి రాజ్వీందర్ సింగ్‌భట్టి నియమితులయ్యారు. ఈయిన 2025, సెప్టెంబర్ 30వరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈయన 1990 బ్యాచ్ బీహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి.
- సరిహద్దు భద్రతా దళం/బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF) డైరెక్టర్ జనరల్‌గా దల్జిత్ సింగ్ చౌధరి నియమితులయ్యారు. ప్రస్తుతం ఈయన ఎస్ఎస్‌బీ డీజీగా కొనసాగుతున్నారు. బీఎస్ఎఫ్ చీఫ్‌గా 2025, నవంబర్ 30వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కొనసాగుతారని కేంద్రం తెలిపింది. చౌదరి 1990 బ్యాచ్ యూపీ క్యాడర్ ఐపీఎస్ అధికారి.

### పాకిస్థానీ క్రిస్టియన్‌కు భారత పౌరసత్వం



- పౌరసత్వ సవరణ చట్టం-2019 కింద గోవాలో తొలిసారి పాకిస్థానీ క్రైస్తవ వ్యక్తి (జోసెఫ్ ఫ్రాన్సిస్ పెరీరాకు) భారత పౌరసత్వాన్ని అందుకున్నారు.
- గోవా నుంచి ఇలా పౌరసత్వం అందుకున్న మొదటి వ్యక్తి ఈయనే.

**పౌరసత్వ సవరణ చట్టం-2019**

- మతపరమైన హింస కారణంగా పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుంచి భారతదేశానికి వలస వచ్చి శరణార్థులుగా ఉంటున్న హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవ మైనారిటీలకు భారత పౌరసత్వం ఇవ్వడం ఈ చట్టం ఉద్దేశం.
- 2014, డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి భారత్‌కు వచ్చిన వారికి మాత్రమే ఈ చట్టం వర్తిస్తుంది. ఈ చట్టంలో ముస్లింలకు పౌరసత్వం కల్పించే నిబంధన లేదు.

**మల్లవరపు బాలలత**
సివిల్స్ ఫ్యాకల్టీ, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

**ఎస్‌బీఐలో...**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 58
- పోస్టులు: డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్
- విభాగాలు: ఐటీ-ఆర్కిటెక్ట్, క్లౌడ్ ఆపరేషన్స్, డేటా సెంటర్ ఆపరేషన్స్, క్లౌడ్ సెక్యూరిటీ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 24
- వెబ్‌సైట్: https://sbi.co.in/web/careers

**జూట్ కార్పొరేషన్‌లో...**

జూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 90
- పోస్టులు: జూనియర్ అసిస్టెంట్, అకౌంటెంట్, జూనియర్ ఇన్‌స్పెక్టర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 27
- వెబ్‌సైట్: https://www.jutecorp.in

**జియో సైంటిస్ట్ ఎగ్జామ్-2025**

కంబైన్డ్ జియో సైంటిస్ట్ ఎగ్జామినేషన్-2025లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ప్రకటన విడుదల చేసింది.

- మొత్తం ఖాళీలు: 85
- పోస్టులు: జియాలజిస్ట్, కెమిస్ట్, సైంటిస్ట్, అసిస్టెంట్ హైడ్రోజియాలజిస్ట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 24
- వెబ్‌సైట్: https://upsc.gov.in

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్: డిజాస్టర్ మేనేజ్‌మెంట్, తెలంగాణ ఉద్యమ చరిత్ర, సంస్కృతి కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# లోక్‌సభ సమావేశానికి అవసరమైన కోరం?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ బిట్స్



**సెప్టెంబర్ 1 తరువాయి...**

**376. భారతదేశంలో లాంఛన ప్రాయంగా నిర్ణయీకరణ చేసేది?**
1. ప్రధానమంత్రి
2. పార్లమెంట్
3. కేబినెట్/మంత్రి మండలి
4. ప్రధానమంత్రి కార్యాలయం

**377. భారత రాజకీయాల్లో ఏక పార్టీ అధికారాన్ని తుడిచిపెట్టిన సాధారణ ఎన్నికలు?**
1. మూడో సాధారణ ఎన్నికలు
2. నాలుగో సాధారణ ఎన్నికలు
3. ఆరో సాధారణ ఎన్నికలు
4. ఎనిమిదో సాధారణ ఎన్నికలు

**378. భారత రాజకీయాల్లో సంకీర్ణ ప్రభుత్వాలు రావడం/ పెరగడం వల్ల కలిగిన ముఖ్య పర్యవసానాలు?**
1. రాజకీయ అనిశ్చిత
2. ప్రాంతీయ & చిన్న రాజకీయ పార్టీల పాత్ర పెరుగుదల
3. పార్టీ ఫిరాయింపులు
4. తరచుగా ఎన్నికలు

**379. భారత రాజ్యాంగాన్ని అనుసరించి కేంద్ర మంత్రి మండలిలో?**
1. మంత్రులందరూ సమానులే
2. మిగిలిన మంత్రుల కంటే కేబినెట్ మంత్రులు ఉన్నతులు
3. డిప్యూటీ మంత్రులు స్టేట్ మంత్రుల కంటే ఉన్నతులు కానీ కేబినెట్ మంత్రులు ఉన్న హోదాలో చిన్నవారు
4. ఏ పోర్ట్‌ఫోలియో లేని మంత్రి హోదాలో అందరికంటే కింది స్థానంలో ఉంటారు

**380. బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థకు భారత పార్లమెంటరీ వ్యవస్థ వేరైనది. దీనిలో భారతదేశం కలిగి ఉన్నది?**
1. నిజమైన, నామమాత్ర కార్య నిర్వాహక అధికారులు
2. సమష్టి బాధ్యత పద్ధతి
3. ద్విసభా శాసన వ్యవస్థ
4. న్యాయ సమీక్ష వ్యవస్థ

**381. లోక్‌సభ సమావేశానికి అవసరమైన కోరం?**
1. సభ్యులందరిలో 50 శాతం
2. సభ్యులందరిలో 25 శాతం
3. సభ్యులందరిలో 15 శాతం
4. సభ్యులందరిలో 10 శాతం

**382. భారత ప్రధాని విషయంలో కింది వాటిలో ఏది సత్యం?**
1. రాష్ట్రపతి ప్రధానమంత్రిని నియమిస్తాడు
2. పార్లమెంటు ప్రధానిని ఎన్నుకుంటుంది
3. ప్రధానిని లోక్‌సభ ఎన్నుకుంటుంది
4. ప్రధాని లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా పని చేస్తారు

**383. తన పదవీ కాలంలో ఎన్నడూ పార్లమెంట్‌ను ఎదుర్కొనని భారత ప్రధాని?**
1. చౌదరి చరణ్‌సింగ్
2. అటల్ బిహారీ వాజ్‌పేయ్
3. చంద్రశేఖర్
4. విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్

**384. శాసన నిర్మాణ ప్రక్రియ జరపడానికి రెండు సభలు కూడి సమావేశమైనప్పుడు దానికి ఏ ఉన్నతాధికారి అధ్యక్షత వహిస్తాడు?**
1. రాష్ట్రపతి
2. ఉప రాష్ట్రపతి
3. లోక్‌సభ అధ్యక్షుడు
4. పార్లమెంట్‌లోని సీనియర్ మోస్ట్ సభ్యుడు

**385. పార్లమెంట్‌లో సాధారణ బడ్జెట్ ఆమోదం పొందకముందే పార్లమెంట్ మంజూరు చేసే ముందు చెల్లింపు ఏ విధంగా పేర్కొనబడుతుంది?**
1. వోట్ ఆన్ అకౌంట్
2. టోకన్ గ్రాంట్
3. అదనపు గ్రాంట్
4. వోట్ ఆన్ క్రెడిట్

**386. లోటు ఆర్థిక విధానం అంటే?**
1. విదేశీ రుణాలపై ఆధారపడటం
2. అరువు తీసుకొని ఖర్చుపెట్టడం
3. అభివృద్ధికి సరిపడ ఖర్చు పెట్టకపోవడం
4. ఆదాయాన్ని మించి ఖర్చు చేయడం

**387. ఒక నూతన అఖిల భారత సర్వీసును ఏర్పాటు చేసే అధికారం ఎవరిది?**
1. ఉద్యోగి వ్యవహారాలు, శిక్షణ మంత్రిత్వ శాఖ
2. రాజ్యసభ
3. హోం మంత్రిత్వ శాఖ
4. పార్లమెంట్

**388. పార్లమెంట్ సభా సమాప్తమంటే?**
1. పార్లమెంట్ సభ
2. పార్లమెంట్ వాయిదా
3. పార్లమెంట్ సమావేశ ముగింపు
4. పైవేవీ కాదు

**389. భారత ప్రభుత్వ ఖర్చులపై నియంత్రణ నిర్వహించే అధికారం ఎవరిది?**
1. పార్లమెంట్ 2. ప్రధానమంత్రి
3. లోక్‌సభ 4. ఆర్థిక మంత్రి

**390. పార్లమెంట్‌లో నక్షత్ర గుర్తుగల ప్రశ్నకు ఏ విధమైన సమాధానం రావాలి?**
1. లిఖిత పూర్వక సమాధానం
2. మౌలిక సమాధానం
3. సమాధానం ఇవ్వకపోవడం
4. చర్య

**391. లోక్‌సభకు ఎన్నిక కావాలంటే భారతీయ పౌరుడు...?**
1. 21 ఏళ్లు దాటి ఉండాలి
2. ఏదైనా ఒక రాజకీయ పక్షానికి చెందిన సభ్యుడై ఉండాలి
3. 35 ఏళ్లు దాటిన వ్యక్తి కావాలి
4. 25 ఏళ్లు నిండి ఉండాలి

**392. భారతదేశంలో రాజ్యసభను?**
1. రద్దుచేయడం సాధ్యం కాదు
2. నాలుగేళ్లకోసారి రద్దు చేయవచ్చు
3. భారత రాష్ట్రపతి రద్దు చేయవచ్చు
4. భారత ఉపరాష్ట్రపతి రద్దు చేయవచ్చు

**393. లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేసే అధికారం...?**
1. భారత రాష్ట్రపతికి ఉంది
2. సభాపతికి ఉంటుంది
3. సభలో అధిక సంఖ్యా బలం గల పక్షాన్ని నడిపే నాయకుడికున్నది
4. పై వారిలో ఎవరికీ లేదు

**394. భారత ప్రధానమంత్రిగా ఎవరు ఉంటారు?**
1. రాజ్యసభ అధ్యక్షుడు
2. లోక్‌సభలో మెజారిటీ పార్టీ నాయకుడు
3. పాలక పక్షం ఉపాధ్యక్షుడు
4. పాలక పక్షం అధ్యక్షుడు

**395. పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి ప్రతిపక్ష పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యుడు అధ్యక్షత వహించడానికి కారణం?**
1. ప్రభుత్వం రూపొందించిన నియమాలు
2. సంప్రదాయం
3. పార్లమెంట్ పద్ధతి నియమాలు
4. రాష్ట్రపతి ఆదేశం

**396. ఒక బిల్లు ద్రవ్య బిల్లు అవునా కాదా అనే విషయంలో అంతిమ నిర్ణయం ఎవరిది?**
1. రాష్ట్రపతి 2. లోక్‌సభ స్పీకర్
3. ఆర్థిక మంత్రి
4. అత్యున్నత న్యాయస్థానం

**397. రాజ్యాంగం ప్రకారం ఎవరు నిజమైన కార్యనిర్వహణశాఖ అధికారాలు నిర్వహిస్తారు?**
1. కేంద్ర మంత్రిమండలి
2. రాష్ట్రపతి
3. ప్రధానమంత్రి 4. పార్లమెంట్

**398. మనీ బిల్లులు ఏ అధికరణ ప్రకారం పాస్ చేస్తారు?**
1 ఆర్టికల్ 109 2. ఆర్టికల్ 129
3. ఆర్టికల్ 119 4. ఆర్టికల్ 139

**399. అధికరణ 105 ఎవరి అధికారాలు, విశేష అధికారాలు (ప్రివిలేజస్)కు సంబంధించింది?**
1. శాసనసభ సభ్యులు
2. పార్లమెంట్ కమిటీలు
3. పార్లమెంట్ సభ్యులు
4. లోక్‌సభ అధ్యక్షుడు

**400. పార్లమెంట్ ఉభయ సభలు...?**
1. ఒకరితో ఒకరు విభేదించొద్దు
2. రాజ్యసభకు పెద్దరికం
3. రెండు సమానంగా పరిగణించలేం
4. ఇండైరెక్ట్ ఎలక్షన్ ద్వారా సభను ఎన్నుకోవడం

**401. పార్లమెంటరీ ప్రివిలేజ్?**
1. సభ్యులకు వర్తిస్తుంది
2. అటార్నీ జనరల్‌కు వర్తించదు
3. సభ్యులు సభా కార్యకలాపాల్లో చర్చించడం
4. మంత్రులకు వర్తిస్తుంది

**402. పార్లమెంట్‌లోని రెండు సభల సంయుక్త సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?**
1. రాష్ట్రపతి 2. ఉపరాష్ట్రపతి
3. ప్రధానమంత్రి 4. లోక్‌సభ స్పీకర్

**403. రాజ్యసభ సభ్యుడిగా కావడానికి కనీస వయస్సు సంవత్సరాలు?**
1. 25 2. 30
3. 21 4. 35

**404. భారత రాజ్యాంగంలోని 112 అధికరణ దేన్ని తెలుపుతుంది?**
1. రాజ్యసభ కూర్పు
2. పార్లమెంట్‌లోని రెండు సభల సంయుక్త సమావేశం
3. వార్షిక ఆర్థిక నివేదిక
4. భారత ఆగంతుక నిధి

**405. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పిదప మొదటి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ ఎవరు?**
1. అనంతశయనం అయ్యంగార్
2. జి.వి. మౌలాంకర్
3. సచ్చిదానంద సిన్హా
4. నీలం సంజీవ రెడ్డి

**406. ఏపీలో శాసనమండలి రద్దు చేసిన సంవత్సరం?**
1. 1986 2. 1983
3. 1985 4. 1987

**407. భారత పార్లమెంట్‌లోని ప్రభుత్వ రంగ సంస్థల సంఘాన్ని నియమించాలని సలహా ఇచ్చిందెవరు?**
1. పాలనా సంస్కరణల సంఘం
2. కృష్ణ మేనన్ కమిటీ
3. త్యాగి కమిటీ
4. రాజమన్నార్ కమిషన్

**408. రాష్ట్ర శాసనమండలి ఒక ఆర్థిక బిల్లును ఎన్ని రోజులు నిలబెట్టవచ్చునని లేదా విలంబం కానీయవచ్చు?**
1. 21 2. 30 3. 10 4. 14

**409. న్యూఢిల్లీలోని పార్లమెంట్ భవనానికి రూపకల్పన చేసినవారు?**
1. ఎర్నెస్ట్ జార్జి 2. హెర్బర్ట్ బేకర్
3. హోరాల్డ్ పీటో 4. ఎడ్వర్డ్ గ్రిగ్

**410. భారతదేశ స్వాతంత్ర్యం తరువాత మొదటి లోక్‌సభను నియమించిన సంవత్సరం?**
1. 1948 2. 1951
3. 1954 4. 1952

**411. ద్రవ్య బిల్లును ఆమోదించడానికి రాజ్యసభకు గల అత్యంత ఎక్కువ కాలం ఎంత?**
1. 10 రోజులు 2. 14 రోజులు
3. 15 రోజులు 4. 1 నెల

**412. దేశంలో మంత్రిమండలి ఎవరికి సమష్టి బాధ్యులు?**
1. పార్లమెంటు 2. లోక్‌సభ
3. రాజ్యసభ 4. ఏదీకాదు

**413. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం పనిచేసే విధానం?**
1. బహుమతం ఆధిపత్య సూత్రం
2. బహుమతం నిర్ణయాల మైనారిటీ
3. పాలసీ విషయాల ఆధారంగా ఏర్పడిన రాజకీయ పార్టీలు, రాజనైతిక ఉప దేశాల స్వచ్ఛందత
4. పైవన్నీ

**414. పార్లమెంట్ సభ్యులు కానివారు మంత్రిగా ఉంటే ఎన్ని మాసాల్లో ఎన్నిక కావాలి?**
1. 2 2. 3 3. 4 4. 6

**415. లోక్‌సభకు పోటీ చేయాలంటే కనీస వయస్సు?**
1. 18 2. 21 3. 25 4. 30

**416. పార్లమెంటరీ ప్రభుత్వ విధాన సారాంశం?**
1. ఎగ్జిక్యూటివ్‌కు బాధ్యతాయుతమైన లెజిస్లేచర్
2. జ్యుడీషియర్‌కు బాధ్యతాయుతమైన ఎగ్జిక్యూటివ్
3. లెజిస్లేచర్‌కు బాధ్యతాయుతమైన ఎగ్జిక్యూటివ్
4. ఎగ్జిక్యూటివ్‌కు బాధ్యతాయుతమైంది

**417. రాజ్యాంగ సవరణ చట్టం 91 వల్ల కలిగిన ఫలితాలు?**
1. లోక్‌సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ
2. పార్లమెంట్ సభ్యులు ఇతర ఆదాయమున్న పదవుల నిషిద్ధం
3. రాజ్యాంగం షెడ్యూల్ 8 లోని భాషల సంఖ్యను పెంచడం
4. కేంద్ర, రాష్ట్ర మంత్రిమండలుల పరిమితి, దిగువ సభలోని (కేంద్ర, రాష్ట్ర) మొత్తం సభ్యుల సంఖ్యలో 15 శాతం కంటే మించకుండా పరిమితి విధించడం

**418. బడ్జెట్‌పై పార్లమెంట్ నియంత్రణకు సంబంధించి సరి కానిది?**
1. బడ్జెట్ రూపకల్పనలో పార్లమెంట్‌కు ఎలాంటి పాత్ర లేదు
2. భారత సంచిత నిధికి ప్రచారమైన ఖర్చులను పెంచే అధికారం పార్లమెంట్ కలిగి ఉంది
3. రాష్ట్రపతి అనుమతి లేనిదే పార్లమెంట్‌కు పన్ను విధించే అధికారం లేదు
4. రాష్ట్రపతి అనుమతి లేనిదే పార్లమెంట్ పన్నులను పెంచలేదు

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 376.2 | 377.3 | 378.2 | 379.1 |
| 380.4 | 381.4 | 382.1 | 383.1 |
| 384.3 | 385.1 | 386.4 | 387.4 |
| 388.3 | 389.1 | 390.2 | 391.4 |
| 392.1 | 393.1 | 394.2 | 395.2 |
| 396.2 | 397.1 | 398.1 | 399.2,3 |
| 400.3 | 401.1 | 402.4 | 403. 2 |
| 404.3 | 405.1 | 406.3 | 407.2 |
| 408.4 | 409.2 | 410.4 | 411.2 |
| 412.2 | 413.1 | 414.4 | 415.3 |
| 416.3 | 417.4 | 418. 2 | |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..